


# చక్రాలు

బి. సూర్యప్రకాశరావు

నేనుండేది రాజమండ్రి. పనిమీద తరుచు అమలాపురం వెళ్ళొస్తూ ఉంటాను. ఆరోజు తెల్లవారుఝామున లాంచీ ఎక్కాను. బొబ్బర్లంక దగ్గరే సుబ్బారావు కనిపించాడు. అతన్ని చూసి చాలారోజు లయింది. పనిమీద బొబ్బర్లంక వచ్చి కొత్తపేటకి తిరిగి వెళ్ళిపోతున్నానని చెప్పాడు. కుశల ప్రశ్నలయిం తర్వాత ఒకర్నిగురించి మరొకరికి ఏమేమి తెల్సున్నాయో చెప్పుకున్నాం. జరిగిపోయిన విషయాలు నెమరు వేసుకున్నాం. సుబ్బారావు వ్యవసాయం చేసుకుంటున్నాడు. నా వ్యాపారం గురించి చెప్పాను

ఇంతలో లాంచి హారన్ గట్టిగా మోగింది. "ఏమిటో! ఇప్పుడే బయల్దేరుతోందా ?", అన్నాను ఆటుతిరిగి

"అబ్బే! బయలుదేరటం కాదు, మన రాజ ముకా" అన్నాడు సుబ్బారావు నవ్వుతూ

అయిదారుగురు చిన్న కుర్రాళ్ళు డ్రైవరు సీటు చుట్టూ మూగి ఒకటే హారన్ మోగిస్తూ సందడి చేస్తున్నారు. అసలు డ్రైవరు కాలో సిగరెట్టు కాలుస్తూ ప్రక్కనే కుర్చీలో నవ్వుతున్నాడు. అతన్ని నేనింతకుముందు చాలాసార్లు చూశాను. మనిషి దిట్టంగా జుట్టు నెరిసిపోయి, ఎప్పుడు చూసినా కాకీ నిక్కరు షర్టుతో కనిపిస్తాడు.

"అవునోయ్ సుబ్బారావు! ఇత నెప్పుడొచ్చినా పిల్లలు మూగుతారు. వీళ్ళకు, మిఠాయిలు పంచిపెడుతూ ఉంటాడు సరదా మనిషిలా గున్నాడే!" అన్నాను.

"పాపం, సరదాగా కనిపించినా ....." అంటూ సుబ్బారావు సిగరెట్టు తీసి ముట్టించి నా కొకటి అందిచ్చాడు పొగ వదులుతూ "సరదాగా కనిపించినా ?" అన్నాను ప్రశ్నార్థకంగా

"అతన్దొక పెద్ద కథలే నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. లాంచి బయలుదేరడాని కింకా గంటసేపుంది. అలా చెట్టుక్రింద కూర్చుందామా"

---

శ్రీ బి. సూర్యప్రకాశరావు ఫిబ్రవరి 27 వ తేదీన అకస్మాత్తుగా మరణించారని తెలుపడానికి విచారిస్తున్నాము. వారి వయస్సు 32 ఏళ్ళు.

